క్లుప్తంగా

జోరుగా గుట్కా దందా



పెద్దకొడప్‌గల్: గుట్కాతో పాటు నిషేధిత పాన్ మసాల ప్యాకెట్లు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. మండల కేంద్రానికి ఇటు మహారాష్ట్ర, అటు కర్ణాటక రాష్ట్రాలు సరిహద్దుగా ఉండటంతో ఆయా రాష్ట్రాల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. అధికారులు నిషేధిత గుట్కా వ్యాపారంపై నిఘా ఉంచి వాటిని అరికట్టేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష



నిజాంసాగర్: జవహర్ నవోదయ విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి శనివారం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 904 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 538 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ నారాయణ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

తపాలాశాఖ పథకాలపై ప్రచారం



గాంధారి: సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి తపాల శాఖ సిబ్బంది మండల కేంద్రంలో శనివారం ఇంటింట ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. బాలికల పేరిట సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ప్రారంభించారు. తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ పదేళ్ల లోపు బాలికల పేరున రూ.250 లతో ఖాతా ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ రవీందర్, ఎండీ నహీమొద్దిన్, జనార్ధన్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో శ్రమదానం



మద్నూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ గోశాలలో శనివారం ఆర్‌ఎస్‌ఎస్ భగత్ సింగ్ శాఖ ఆధ్వర్యంలో పలువురు గోశాలలో శ్రమదానం చేసి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచారు. గోమాతను పూజించాలని నిర్వాహకుడు నరేశ్ పేర్కొన్నారు.

బోరు బావి తవ్వకం



బీబీపేట: మండలంలోని మాందాపూర్ గ్రామంలో శనివారం బోరు బావి తవ్వకం పనులను ఎంపీటీసీ శివలింగు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవతి, ఉపసర్పంచ్ బాపురెడ్డి, నాగరాజ్ గౌడ్, రమేష్, అంజయ్య, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాయితీతో అద్దెకు ఆర్టీసీ బస్సులు



బాన్సువాడ రూరల్: పది శాతం రాయితీతో ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇవ్వనున్నట్లు బాన్సువాడ డిపో మేనేజర్ సదాశివ తెలిపారు. పెళ్లిళ్లు, ఆలయాల దర్శనం తదితర వాటికి వెళ్లే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం

భిక్కనూరు: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రెడ్డిగారి రమేషురెడ్డి,భిక్కనూరు పట్టణ అధ్యక్షుడు నర్సింలు తెలిపారు. ఆదివారం వారు భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ జంగంపల్లి, అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి, కాచాపూర్, అయ్యవారిపల్లి, పెద్దమల్లారెడ్డి, కంచర్ల, ఇసన్నపల్లి, మల్లుపల్లి, బస్వాపూర్, ర్యాగట్లపల్లి, గుర్జకుంట, శ్రీ సిద్ధరామేశ్వరనగర్, భిక్కనూరు, రామేశ్వర్‌పల్లి, తిప్పాపూర్, మోటాట్ పల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

శిథిలావస్థలో పశు వైద్యశాలలు

- ఎప్పుడు కూలుతాయోనని భయాందోళనలో సిబ్బంది
- సరైన వసతుల్లేక పశువులకు వైద్యం దూరం



దోమకొండలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం

దోమకొండ: పశు వైద్యశాలలు చాలా చోట్ల శిథిలావస్థలకు చేరుకున్నాయి. ఏ క్షణాన కూలుతాయోనని అందులో పని చేస్తున్న సిబ్బంది భయంభయంగా కాలం గడుపుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో సరైన వసతుల్లేని కారణంగా పశువులకు వైద్య సేవలు అందడం లేదు. దోమకొండతో పాటు, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, భిక్కంద, మద్నూర్ ప్రాంతాల్లో ఏడీ కార్యాలయలు ఉండగా, పాత భవనాలు అన్నీ శిథిలావస్థకు చేరాయి. జిల్లాలో 30 మండల స్థాయిలో పశువైద్యశాలలు, మరో 16 గ్రామాల్లో సబ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో సగంకు పైగా ఉన్న పాత భవనాలు శిథిలాస్థకు చేరాయి. వీటికి తోడు చాలా పశువైద్యశాలల్లో డాక్టర్ల కొరత పీడిస్తోంది.

జిల్లాలో పశువులు మూడు లక్షలు, గొర్రెలు, మేకలు దాదాపు ఆరు లక్షల వరకు ఉన్నాయి. పశువులు, గొర్రెలు రోగాల బారిన పడకుండా ప్రతిఏటా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేసి మందలు అందజేసేందుకు వీలుగా ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయిస్తున్నా సిబ్బంది కొరత కారణంగా వాటిని పూర్తి స్థాయిలో వినియోగించే పరిస్థితి లేకుండా పోయింది.

ఎప్పుడు పడుతుందో..



దోమకొండలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– సీతారాం మధు, దోమకొండ

కొత్తగా భవనాలు నిర్మించాలి



దోమకొండలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల స్థానంలో కొత్త భవనం నిర్మించాలి. దీనికి తోడు వైద్యులు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

–బోరెడ్డి నాగరాజ్‌రెడ్డి, దోమకొండ

రాజీ మార్గంతో కేసుల పరిష్కారం



మాట్లాడుతున్న జడ్జి సుధాకర్

బాన్సువాడ టౌన్: రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవచ్చని బాన్సువాడ కోర్టు జడ్జి సుధాకర్ సూచించారు. శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్‌లో జడ్జి మాట్లాడుతూ క్షణికావేశంతో ఇరువర్గాలకు చెందిన వారు కేసులు నమోదు చేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరుగుతూ మనస్థపానికి గురవుతున్నారని అలాంటి వారు రాజీ మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. జాతీయ లోక్ ఆదాలత్‌లో 148 క్రిమినల్, రెండు సివిల్, 277 బ్యాంకులకు సంబంధించిన కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్‌రెడ్డి, ఖలీల్, మొగులయ్య, అజీమ్, లక్ష్మారెడ్డి తదతరులు పాల్గొన్నారు.

అద్దె భవనాలు.. అరకొర వసతులు



ధర్మారావ్‌పేట్‌లోని అంగన్‌వాడీ భవనాలు

- అంగన్‌వాడీల్లో మౌలిక వసతులూ కరువే
- కొన్నిచోట్ల ఆగిన శాశ్వత భవన నిర్మాణ పనులు
- పలు గ్రామాల్లో అద్దె భవనాల్లో నిర్వహణ

సదాశివనగర్: అంగన్‌వాడి కేంద్రాలను చాలా అద్దె భవనాల్లో అరకొర వసతులతో నెట్టుకొస్తున్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం మరుగుదొడ్లు సౌకర్యం కూడా లేకపోవడం శోచనీయం. మూత్ర విసర్జన చేయాలంటే ఇళ్లకు వెళ్లాల్సిన దుస్థితి వారిది. కొన్నిచోట్ల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినా వివిధ కారణాలతో పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. సదాశివనగర్ మండలంలో గతంలో నూతన అంగన్‌వాడీ భవనాలు నిర్మించారు. అయితే వాటిలో మరుగుదొడ్లు నిర్మించడం మరిచారు. మండలంలో 55 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 50 మెయిన్, ఐదు మినీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల్లో 52 మంది అంగన్‌వాడీ టీచర్లు, 39 మంది ఆయాలు పని చేస్తున్నారు. 6 నెలల్లోపు చిన్నారులు 456 మంది, 7 నెలల నుంచి మూడేళ్ల వయస్సున్న వారు 1,595 మంది, మూడు నుంచి ఆరేళ్ల వయస్సున్న వారు 1,042 మంది, గర్భవతులు 349, బాలింతలు 451 మంది పౌష్టికాహారం పొందుతున్నారు.

కనీస వసతులు కల్పించాలి



అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించాలి. కొన్నిచోట్ల సొంత భవనాలు ఉన్నా వాటిలో తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలల సదుపాయం కల్పించలేదు.

– జూకంటి సంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మర్కల్

పరీక్షల సమయం.. ప్రతి నిమిషం విలువైనదే



బహుమతులు అందజేస్తున్న నోడల్ అధికారి సలాం

బాన్సువాడ టౌన్: పరీక్షల నిర్వహణ సమయం దగ్గర పడుతున్నందున చదువుకునేందుకు ఈ రెండు నెలలు ఎంతో కీలకం అని జిల్లా నోడల్ అధికారి సలాం అన్నారు. శనివారం తాడ్కోల్‌లో ఉన్న ఠాగూర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ద్వితీయ ఏడాది విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిమిషం విద్యార్థుల జీవితాలకు పునాది లాంటిదని అన్నారు. ఇంటర్ విద్య ఎంతో కీలకం అని ఇష్టంతోనే చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ మైశయ్య, అధ్యాపకులు బాల్‌రాజ్, మహేష్ గౌడ్, ధరియా తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు యూనిట్ల తనిఖీ



రాఘవపూర్‌లో తనిఖీ బృందం సభ్యులు

కామారెడ్డి రూరల్ : మండలంలోని రాఘవపూర్‌లో దళితబంధు యూనిట్లను ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. గ్రామంలో 8 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన హార్వెస్టర్, ట్రాక్టర్, గేదెలు, కార్లను పరిశీలించారు. వాటి వల్ల కలిగే ప్రయోజనం గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఎంపీడీవో శంకర్ నాయక్, సర్పంచ్ కదిరె సాగర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అక్కంపల్లిలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజ్‌దాస్

నాగిరెడ్డిపేట: మండలంలోని అక్కంపల్లిలో శనివారం సర్పంచ్ బండ లక్ష్మి, ఎంపీపీ రాజ్‌దాస్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. నిబంధనల ప్రకారం, నాణ్యత ఉండేలా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

రాఘవపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్ గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కదిరే సాగర్ గౌడ్ , ఎంపీటీసీ కొరంద భాగ్యలక్ష్మి, రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నిమ్మ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



రాఘవపూర్‌లో..

మత్స్య సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక



మత్స్య సహకార సంఘ కార్యవర్గ సభ్యులు

లింగంపేట: మండలంలోని నల్లమడుగు మత్స్య సహకార సంఘ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా పుట్ట సంజీవులు, ఉపాధ్యక్షుడు మగ్గిడి సాయిలు, కార్యదర్శి బెస్త మైపాల్, డైరెక్టర్లుగా మగ్గిడి సాయికుమార్, ప్రశాంత్, సంజీవులు, గోపాల్, రత్నాకర్, కిష్టయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి సాయినాథ్ వారికి నియామక పత్రాలు అందజేశారు.

దీన్‌దయాళ్‌కు ఘన నివాళి



లింగంపేటలో దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



బాన్సువాడలో..

లింగంపేట: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా శనివారం బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సంఘానికి చేసిన సేవలను గుర్తు చేశారు. నాయకులు దత్తురాం, రాంచందర్, బొల్లారం సాయన్న, అనిల్, గొల్ల సాయి లు, సురేశ్, విఠల్, శ్రీరామ్, వెంకట్, ప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్ మాట్లాడుతూ దేశ సమగ్రాభివృద్ధికి బాటలు వేసి ఏకాత్మ మానవవాద సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ప్రభుత్వ పథకాల తొలి ప్రయోజనం అట్టడుగు వ్యక్తులకు చేకూరాలని అంత్యోదయ భావన రూపొందించి పేదల పక్షాన నిలబడి బీజేపీకి పటిష్ట పునాదులు వేసిశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చీదరి సాయిలు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, కోనాల గంగారెడ్డి, చీకట్ల రాజు, మహేష్, సాయికిరణ్, విఠల్, పాశం భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాల విరాళం



పుస్తకాలతో కళాశాల సిబ్బంది

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థి, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ 50 సెట్ల పోటీ పరీక్షల పుస్తకాలను కళాశాలకు విరాళంగా అందజేశారు. శనివారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిష్టయ్య మాట్లాడుతూ శివకుమార్‌గౌడ్ సేవ్ ద గర్ల్‌చైల్డ్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చదువుకున్న కళాశాలను మరిచిపోకుండా పుస్తకాలను విరాళంగా ఇవ్వడం అభినందనీయం అని శివకుమార్ గౌడ్‌ను పలువురు అభినందించారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎస్‌ఎన్‌రెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ బూత్ కమిటీ ఇన్‌చార్జిల సమావేశం శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.

కష్టపడి చదవాలి

ఎల్లారెడ్డి: కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్ విద్యార్థులకు సూచించారు. శనివారం కళాశాలలో సెకండియర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి: మండల కేంద్రంలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్స్ లేని, హెల్మెట్లు ధరించని వాహనదారులకు జరిమానా విధించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తాటిపల్లి ధర్మయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆయన్ను ఎన్నుకున్నారు.

ఆధ్యాత్మికం

■ ఘనంగా రథోత్సవం



సదాశివనగర్: మండలంలోని ఉత్తునూర్ గ్రామంలోని శ్రీ ఖండేరాయ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయవ్వ, ఉప సర్పంచ్ శివ, వీడీసీ చైర్మన్ రాజేశ్ పాటిల్, పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్లె రవి, విండో చైర్మన్ ప్రభాకర్ రావు, ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

■ హనుమాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్‌లో ఉన్న హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి అనంతరం శ్రీ రామ లక్ష్మణ విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

■ రోహిదాస్ మహారాజ్ జయంతి

బాన్సువాడ టౌన్: శ్రీ సంత్ శిరోమణి జగద్గురు రోహిదాస్ మహారాజ్ 646వ జయంతి వేడుకలను బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. రోహిదాస్ సమాజానికి, మోచి కులస్తులకు చేసిన సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో మోచి కుల సంఘం నాయకులు బస్వలింగ్, గంగారం, బల్‌రాం, జయరాం, బాల్‌రాజ్, గణేష్, అశోక్, రాజు, క్రాంతి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



■ ఉమా సంగమేశ్వర ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తిమ్మాపూర్‌లోని ఉమా సంగమేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా పంచామృతాభిషేకం చేసి అనంతరం గణపతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దామోదర్, గ్రామస్తులు రవీందర్, సిద్ధి రాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

■ అన్నదానం..

భిక్కనూరు: మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు సమర్పించిన ఒడి బియ్యంతో శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

■ ప్రారంభమైన సాయిబాబా ఆలయ ఉత్సవాలు

దోమకొండ: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 28వ వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం పుణ్యవచనం, అఖండ దీపారాధన, అభిషేకాలు, సోమవారం పలఫం చామృతాభిషేకాలు, పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగుల రాంచంద్రం, ప్రతినిధులు జగదీష్, కన్నా దామోదర్, ప్రవీణ్‌కుమార్, గుడ్ల విజయ్, వట్పాల సాయిబాబా, మందిర దాత పాష్కంటి బాలయ్య పాల్గొన్నారు.

■ హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ



నాగిరెడ్డిపేట: మండలంలోని బంజరతండాలో నూతనంగా నిర్మించిన హనుమాన్ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజులుగా గణపతిపూజ, హోమం నిర్వహించారు.

■ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం విరాళం

రుద్రూర్: బాన్సువాడ మండలం పోచారం తండాలో నూతనంగా నిర్మించనున్న ఆలయంలో రామ్‌రావ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు శనివారం చందూర్ జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ అంబర్‌సింగ్ రూ.10వేల విరాళాన్ని అందచేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభం



కోటగిరిలో ఇళ్లను ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి

రుద్రూర్ (కోటగిరి): మండల కేంద్రంలో లబ్ధిదారులు నిర్మించుకున్న డబుల్ బెడ్రూం ఇళ్లను శనివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. జెడ్పీటీసీ శంకర్ పటేల్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో చైర్మన్ సిద్దు, ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హమిద్, రైతు సమితి కన్వీనర్ కిశోర్ బాబు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



దాతలను సన్మానిస్తున్న యాదవ సంఘం నేతలు

మాచారెడ్డి: మండలంలోని బండ రామేశ్వర్‌పల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి వైస్ ఎంపీపీ జీడిపల్లి నర్సింహారెడ్డి రూ. 20 వేలు, రాజన్న సిరిసిల్ల జిల్లా లింగన్న గ్రామానికి చెందిన గొల్ల మల్లన్న రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారిని యాదవ సంఘం ప్రతినిధులు సత్కరించారు.

విద్యార్థులపై నియంత్రణ ఏదీ?



ప్రిన్సిపాల్ సత్యనారాయణతో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

రామారెడ్డి: సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులపై ఉపాధ్యాయుల నియంత్రణ లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. శనివారం ఉప్పల్‌వాయి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. వసతి గృహంలో భోజనం సరిగా ఉండడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ సత్యనారాయణతో వాగ్వాగానికి దిగారు. కుక్‌ను మార్చామని విద్యార్థులను బయటకు వెళ్లకుండా సెక్యూటీ పెంచినట్లుగా ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు వివరించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ హాస్టల్ విద్యార్థి ధన్‌సింగ్ కోలుకుంటున్నాడని తల్లిదండ్రులు తెలిపారు.